

ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజాదర్బార్' : మంత్రి

ప్రజాశక్తి - రాయచోటి/చిన్నమండెం

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లె, పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు మంత్రి నిర్వహించిన ప్రజా దర్బార్ బాధితులకు భరోసానిస్తోంది.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి

ఉదయం 6 గంటల నుంచి ప్రజల అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, జిల్లాల నుంచి కూడా ప్రజా దర్బార్‌కు పలు సమస్యలపై ప్రజలు పోటెత్తారు. వారందరినీ ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించారు.

గురుకుల పాఠశాలలో అమానుషం

- ఐదవ తరగతి విద్యార్థినిపై ప్రిన్సిపల్ భర్త లైంగిక వేధింపులు
- ప్రిన్సిపల్ సస్పెన్షన్, పోక్సో కేసు నమోదు
- విద్యార్థినికి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

లక్కిరెడ్డిపల్లెలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అమానుషం చోటు చేసుకుంది. అభం శుభం తెలియని చిన్నారిపై కామాంధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే... ఐదవ తరగతి విద్యార్థిని ఆదివారం సాయంత్రం పాఠశాల ఆవరణంలో ఆరేసిన బట్టలు తీసుకు రావడానికి వెళ్లినప్పుడు ప్రిన్సిపల్ భర్త బాలసుబ్బయ్య పిలిచి లడ్డు, కారాలు ఇచ్చి లైంగిక వేధిం పులకు పాల్పడ్డారని, విద్యార్థిని ప్రయివేట్ పార్ట్‌లు తడిమారని సీనియర్ విద్యా ర్థులు తెలిపారు. బాలిక భయంతో రాత్రంతా జ్వరం, తలనొప్పితో బాధప డ్డారని విద్యార్థులు తెలిపారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ప్రిన్సిపల్ భర్తను పోలీసుల సోమవారం అరెస్టు చేశారు. విద్యార్థిని ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు ఘటన తెలిసిన వెంటనే రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పాఠశాలను సందర్శించారు. విద్యార్థినికి మంత్రి ప్రభు త్వం తరపున, తన సొంత డబ్బు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. లైంగిక వేధిం పులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్తను కఠినంగా శిక్షించి ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు : మంత్రి

విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురికావడంతో మంత్రి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని తెలిపారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని బాలికల



పాఠశాల ఆవరణంలో బైఠాయించిన విద్యార్థినులు

గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినిలకు సూచించారు. కొంతమంది తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ పిల్లలను ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివిస్తుంటారన్నారు. అభం శుభం తెలియని చిన్నారులను కొంత మంది కామాంధులు లైంగిక వేధింపులకు గురి చేయడం క్షమించరాని నేరమన్నారు. అలాంటి వారిని కటకటాల వైపుకు పంపి తీవ్రంగా శిక్షిస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేసిన వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తుందని మూడు పూటలా మెనూ ప్రకారం వారికి భోజనం ఇవ్వాలన్నారు. జిల్లాలోని బాలికల వసతి గృహాలలో ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


పాఠశాలను సందర్శించిన కలెక్టర్

కలెక్టర్ చామకుర్తి శ్రీధర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రంగస్వామి, అంబేద్కర్ గురుకులాల సమన్వయ అధికారి మాధవి లత, లక్కిరెడ్డిపల్లి మండల తహశీల్దార్ లక్ష్మీప్రసన్న, ఎంఇఒ చక్రి నాయక్, ఎంపిడిఒ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

పోక్స్ కేసు నమోదు : లక్కిరెడ్డిపల్లి అంబేద్కర్ గురుకులంలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్త, ప్రిన్సిపల్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, పోక్ చట్టం కింద కేసు నమోదు చేస్తామని, నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని సిఐ కొండారెడ్డి తెలిపారు



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

వైఎస్ఆర్‌కు జగన్, షర్మిల నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, పిసిసి చీఫ్ షర్మిల వేర్వేరుగా నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం జగన్ తన సతీమణి భారతి, తల్లి విజయమ్మతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తండ్రి వైఎస్ఆర్‌కు తల్లి విజయమ్మతో కలిసి నివాళులర్పించిన జగన్ భావోద్వేగానికి లోనయ్యారు. తమ తండ్రి వైఎస్ఆర్‌కు నివాళులర్పించేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా జగన్ పులివెందులకు వచ్చారు. షర్మిల ఇడుపులపాయలోని గెస్ట్ హౌస్‌లో బసచేశారు. ముందుగా వైఎస్ఆర్‌కు నివాళులర్పించేందుకు పులివెందుల నుండి జగన్ ఇడుపులపాయకు 7.15 నిమిషాలకు విచ్చేశారు. జగన్‌తో పాటు ఆయన సతీమణి భారతి, ఎంపీ అవినాష్‌రెడ్డి ఘాట్ వద్దకు చేరుకొని దాదాపు 45 నిమిషాల వరకు ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇడుపులపాయ నుండి కడప ఎయిర్ పోర్ట్‌కు బయలుదేరి వెళ్లి అక్కడ నుండి విజయవాడకు ప్రత్యేక విమానంలో బయల్దేరారు. జగన్ వెంట ఎంపీలు వైఎస్.అవినాష్‌రెడ్డి, గురుమూర్తి, వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, దాసరి సుధ, చంద్రశేఖర్, మాజీ డిప్యూటీ సిఎం ఆంజాద్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు కోరుముట్ల శ్రీనివాసులు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, గోవిందు రెడ్డి, రమేష్ యాదవ్, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, రమేష్‌రెడ్డి, సుధీకర్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి షబ్బీర్ అలీ, మల్లికార్జున రెడ్డి,



వైఎస్ఆర్ సమాధికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న షర్మిల, ఆమె తల్లి విజయమ్మ



వైఎస్ఆర్ సమాధికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న వై.ఎస్.జగన్, సతీమణి భారతి

భారతి, రహంతుల్లా ఖాన్ ఉన్నారు. జగన్ ఇడుపులపాయి నుండి వెళ్లిపోయిన తర్వాత 8.20 నిమిషాలకు పిసిసి ఛీఫ్ షర్మిల తన తండ్రికి నివాళ్ళుర్పించేందుకు తల్లి విజయమ్మ, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డితో కలిసి ఘాట్ వద్దకు విచ్చేశారు. గంట పాటు వైఎస్ఆర్ ఘాట్ వద్ద షర్మిల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాలలతో నివాళులర్పించి వైఎస్ఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు. వేర్వేరుగా జగన్, షర్మిల నివాళులర్పించినప్పుటికి విజయమ్మ మాత్రం ఇరువురు నివాళులర్పించే సమయంలో ఉన్నారు. ఈ సందర్భంగా షర్మిల విలేకరులతో మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరకాలం చెరగని సంతకం చేసిన గొప్పనేత వైఎస్ఆర్ అని ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నది కేవలం 5 ఏళ్లు మాత్రమేనని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని సిఎం చంద్రబాబు నాయుడు, వైసిపి అధినేత జగన్‌లు నీరుగార్చారన్నారు. వైఎస్ఆర్ ఆశయాలు ఒక్కటి అమలు కావడం లేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ వైఎస్ఆర్ కల అని దాన్ని కూడా అటు వైసిపి ఇటు టిడిపి నెరవేర్చలేదని విమర్శించారు. విపత్తు ప్రభుత్వ నిర్లక్ష్యమనని చెప్పారు. రాష్ట్రంలో వరదలు ఒక అసాధారణ పరిణామంతో పాటు ఇది ఘోర విపత్తుగా ఆమె అభిప్రాయపడ్డారు. ఈ విపత్తును ముందు అంచనా వేయలేక పోవడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇర్ఫాన్ బాష, విజయజ్యోతి, సలావుద్దీన్, ధృవకుమార్ రెడ్డి, భారతి, బాలం సుబ్బరాయుడు, వేమా రాజా, వెంకటేష్, అమర్, ఉత్తన్న, అఫ్జల్ ఖాన్, జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పాముల బ్రహ్మానందరెడ్డి ఉన్నారు.

క్యాబ్ డ్రైవర్లకు బిల్లులు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మేలో నిర్వహించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు అద్దెకు నడిపిన క్యాబ్‌ల డ్రైవర్లకు రూ.30 లక్షల బకాయిలు ఉన్నాయని వెంటనే మంజూరు చేసి వారిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అద్దె కిచ్చిన క్యాబ్ డ్రైవర్ల వెక్తులతో కలసి అద్దె బిల్లులు త్వరగా ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి, తంబళ్లపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలలో 37 వాహనాలు, ఏడు కాన్వయ్ వాహనాలు 2నెలలు ఎన్నికల నిమిత్తం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు వెహికల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్‌ను వేరే అవసరాలకు వాడుకొని అద్దెకిచ్చిన క్యాబ్ డ్రైవర్లకు మొండి చేయి చూపడం క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. అడిషనల్ బడ్జెట్ వస్తుందని 3 నెలలుగా ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం అధికారులకు తగదన్నారు. అనంతరం కలెక్టర్‌కు పిర్యాదు చేయగా త్వరలో పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న క్యాబ్ డ్రైవర్లు, సిఐటియు నాయకులు

షేక్ అయిషా వలి, రమణనాయుడు, సత్య, సుందరం సైదులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సమస్యలపై కాల్ సెంటర్ ఏర్పాటు : కలెక్టర్



కాల్ సెంటర్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్

గృహ నిర్మాణాల సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులపై జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో గృహ నిర్మాణ శాఖకు సంబంధించి జిల్లాస్థాయి కాల్ సెంటర్ ఏర్పాటు ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ గృహాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేశామన్నారు. ఇందులో భాగంగా గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు ఏదైనా సమస్యలంటే రాయచోటిలో జిల్లా గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కాల్ సెంటర్‌కు ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల లోపు కార్యాలయపు పని వేళలలో 08561-293086 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలపవచ్చునన్నారు. అందిన సమస్యలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ రావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య, కలెక్టరేట్ ఎస్‌డిసి రామసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని 30 మండలాల పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన

ఓట్లు వేయలేదని బండ్ల రస్తా మూసేశారు

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో గ్రామస్తులు

ప్రజాశక్తి- రాయచోటి

వైసిపికి ఓట్లు వేయకుండా టిడిపి ఓట్లు వేశారని 100 సంవత్సరాలుగా మనుగడలో ఉన్న బండ్ల రస్తాను వైసిపి నాయకులు మూసి వేశారని, తమకు న్యాయం చేయాలని చిన్నమండెం మండలం దిగువగొట్టి వీడు జంగంపల్లి వాసులు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సోమవారం ధర్నా చేశారు. చిన్నమండెం మండలం దిగువగొట్టి వీడు గ్రామం జంగంపల్లిలో తాము నివాసం ఉన్నప్పటికీ పక్కనే ఉన్న గాలివీడు మండలం ఎగువ గొట్టివేడు గ్రామంలో 100 ఎకరాల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని, ఆ భూముల్లో వ్యవసాయం చేయడానికి జంగంపల్లి నుంచి తమ భూముల్లోకి వెళ్ళడానికి 1006, 1007 లలో బండ్ల రస్తా పూర్వకాలం నుండి ఉండేదని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ఓట్లు వేయలేదని బండ్ల రస్తాలు మూసేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి గాలివీడు మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి బంధువులైన తమటం చంద్రశేఖర్ రెడ్డి, వెంకట శివారెడ్డి, సిద్ధారెడ్డి శివనాథరెడ్డి వేమనాథరెడ్డి విశ్వనాథరెడ్డి అందరూ కలిసి తమకు రస్తా లేకుండా మూసివేసి వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఆటంకాలు సృష్టించారని వాపోయారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని ముందున్న దారిని ఏర్పాటు చేయాలని వారు నినాదాలు చేశారు. గాలివీడు మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ముఖ్య అనుచరుడని తాము తెలుగుదేశం పార్టీ అభిమానులమని మొదటి నుంచి కూడా సదరు భూయజమానుల నుంచి తమకు ఇబ్బంది పెడుతూనే వస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని నోరు మెదపనిచ్చేవాడు కాదని విమర్శించారు. నిరసన కార్యక్రమం అనంతరం గ్రామస్తులందరూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు రాంప్రసాద్ రెడ్డి కలిసి దారి సమస్యను వివరించారు. దారి సమస్యను తక్షణం పరిష్కారం చేయాలని కలెక్టర్‌కు అప్పటికప్పుడు టెలిఫోన్ ద్వారా తెలియజేశారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు

గ్రామస్తులకు మద్దతుగా పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రామాంజులు , భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, మహేశ్వర్, బాలాజీ, సుధాకర్ , భద్రయ్య ,కోటా, వెంకటప్ప, కామినేని ఆంజనేయులు, చంద్ర, చిన్నకొండు, రాజన్న, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీధర్

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడూ అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ఆన్‌లైన్ సిస్టంలోనూ లాగిన్ అయ్యి ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో మండల, డివిజన్ ప్రధాన కేంద్రాలలో కూడా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను పకడ్బందీగా నిర్వహించి చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రేపు రైతులు, వ్యాపారులతో సమావేశం

ప్రజాశక్తి - రాయచోటి : మదనపల్లి రాజీవ్ రైతు బజార్‌లో రైతులు, వ్యాపారులతో బుధవారం నిర్వహించనున్నట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి టి. త్యాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జెసి ఆదర్శరాజేంద్ర ఆదేశాల మేరకు రైతుబజార్‌ను పునః ప్రారంభించేందుకు సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు, ఎఫ్‌పిఒలు, ఉద్యాన పంటలు, ఆకకూరలు, పూలు, పండ్ల వ్యాపారులు తప్పక హాజరు కావాలన్నారు.

ఓబులవారిపల్లె ఎంఇఒలను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : ఓబులవారిపల్లె మండల ఎంఇఒ 1, 2,. ఎస్‌ఐను సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర డిమాండ్ చేశారు. గత నెల 12న శ్రీవాణి పాఠశాల బస్సు బోల్తాపడగా ఆ దుర్ఘటనలో రెండవ తరగతి చదువుతున్న భవిష్య అనే విద్యార్థిని మృతి చెందిందని, ఈ ఘటనపై అప్పట్లో ప్రగతిశీల విద్యార్థి సంఘం పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, పాఠశాల అనుమతులు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలంటూ ఓబులవారిపల్లె తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారన్నారు. విచారణలో భాగంగా ఎంఇఒలు, ఎస్‌ఐ తహశీల్దార్‌కు తప్పుడు సమాచారం అందజేసి అవకతవకలకు పాల్పడారని వాపోయారు. వారిని వెంటనే సస్పెండ్ చేసి ఘటనపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవికి వినతి పత్రం సమర్పించి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు పట్టణ అధ్యక్షులు పృధ్వి, పట్టణ నాయకులు సోమశేఖర్ రాజు, సంపత్, లోకేష్, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

సాంకేతికతపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-మదనపల్లి

నూతనంగా ఉద్యోగాలు పొందాలంటే సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరమని జపాన్ విజు విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్, ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్టేషన్ లీడర్ ఉదయ్ కిరణ్ రాగ్గే అన్నారు. సోమవారం మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ ఆధ్వర్యంలో స్కూల్ అఫ్ కంప్యూటర్స్ విద్యార్థులకు ప్రపంచంలో నూతన టెక్నాలజీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే వారి స్కిల్స్ ను పెంపొందించుకోవాలని, పెద్ద కంపెనీలలో ఉద్యోగాలు పొందాలంటే లేటెస్ట్ టెక్నాలజీపై అవగహన పెంచుకోవాలని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా మైనింగ్, డేటా స్ట్రక్చర్స్, ప్యాటర్న్ మైనింగ్ వంటి రంగాల్లో ఇంటెన్సివ్, హ్యాండ్-ఆన్ ట్రైనింగ్‌ను విద్యార్థులకు అందిచారు. ట్రాఫిక్ రద్దీ, వాతావరణం మరియు సేల్స్ డేటా వంటి వివిధ సందర్భాల్లో అంశాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆధునిక రంగాల్లో నూతన పరిశోధనలు విద్యార్థులు చేయాలనీ, మల్టీ డిసిప్లినరీ పరిశోధనలు విద్యార్థుల ఎదుగుదలకు చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీలో జరుగుతున్న దినదినాభివృద్ధి గురుంచి ఎప్పటికపుడు తెలుసుకుంటూఉండాలన్నారు. కార్యక్రమంలో ఇంటెర్నేషన్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ యూ విజయ లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘాలకు పొదుపే మూలం

ప్రజాశక్తి-వీరబల్లి

స్వయం సహాయక సంఘాలకు పొదుపే మూలమని వెలుగు ఎపిఎం ఖాదర్‌వలి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పెద్దివీడు దళితవాడకు చెందిన మహిళా సంఘాలతో సమావేశమయ్యారు పొదుపులు, రుణాల చెల్లింపులు సక్రమంగా జరిగే సంఘాలకు రుణాలు సకాలంలో అందిస్తున్నామని చెప్పారు. బకాయిలున్న సంఘాలు పూర్తిగా రుణం చెల్లించగానే కొత్త రుణాలు ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఉన్నతి పథకం కింద ఎస్‌సి, ఎస్‌టి సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు రూ. 20 లక్షల వరకు రుణాలు బ్యాంకుల ద్వారా పొందుతున్నారని చెప్పారు. సంఘాలు నెలనెలా సమావేశాలు, పొదుపులు, రుణాలు చేసుకోవాలని, ప్రభత్వం కూడా మహిళలకు వ్యక్తిగత సబ్సిడీ రుణాలు ఇస్తోందన్నారు. ఆగిపోయిన సంఘాల పునరుద్ధరణ చేసి వారికి కూడా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిసి కృష్ణయ్య, విఐఎ లక్ష్మీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పాఠశాల అభివృద్ధికి బాటలు వేయాలని పట్టణంలోని నీరుగట్టువారిపల్లి, మాయాబజార్ వివేకానంద మున్సిపల్ హైస్కూల్ ఎస్ఎంసి చైర్ పర్సన్ బి.అంజలికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. మాయాబజార్ మున్సిపల్ వివేకానంద హైస్కూల్ ఎస్ఎంసి చైర్ పర్సనుగా ఇటీవల బి.అంజలి బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో సోమవారం టిడిపి సీనియర్ నాయకులు రామిశెట్టి ఆధ్వర్యంలో ఆమె ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రామిశెట్టి కృష్ణ మాట్లాడుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు మహర్దశను సంతరించుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్ పర్సన్ భర్త బి.హరికృష్ణ, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



కంటి వైద్య శిబిరంలో సర్పంచ్ శ్రీవాణి, ఆసుపత్రి సిబ్బంది

51 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని వెంగంవారిపల్లె పంచాయతీలో సర్పంచ్ జి.శ్రీవాణి నవీన్, మాజీ ఎంపిపి పారిజాత మల్లికార్జున ఆధ్వర్యంలో మదనపల్లె ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి అడ్మిన్ అధికారి కోటయ్య సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వెంగంవారిపల్లె సచివాలయం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీవాణి మాట్లాడుతూ వెంగంవారిపల్లె గ్రామంలోని ప్రజలకు, వయోవృద్ధులకు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి వైద్యం అందించాలన్న ఆకాంక్షతో మదనపల్లె ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, చికిత్సలు అందించినట్లు వైద్యులు డాక్టర్ సిద్విక్ తెలిపారు. 23 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేయగా వారిలో ముందుగా 13 మందికి కంటి శాస్త్ర చికిత్సల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. మరో 25 మందికి నిమ్మనపల్లెలోని ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రిలో కంటి అద్దాలను అందించనున్నట్లు తెలిపారు. దృష్టిలోపాలను అధిగమించడానికి ప్రజలు పోషకాహారమైన పాలు, పండ్లు, ఆకుకూరలు తరచూ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆస్పత్రి అడ్మిన్ కోటయ్య, డాక్టర్ సిద్విక్, డాక్టర్ శ్రావణి, స్వాములు, చెన్నకేశవులు, ఎఫ్ఎస్ఒ కొమ్ము వెంకటేష్, విజన్ టెక్నీషియన్ శ్రావణి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు రూ.20 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- పుల్లంపేట

మండల పరిధిలోని రెడ్డిపల్లె అరుంధతివాడ గ్రామానికి చెందిన రెడ్డిపాక రామయ్య సోమవారం ఇంటి వద్దనే కట్టెలు కొడుతున్న సమయంలో హఠాత్తుగా మరణించారు. బాధిత కుటుంబాన్ని రెడ్డిపల్లె మాజీ సర్పంచ్ రొంపిచర్ల మురళి పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయంగా కుటుంబ సభ్యులకు అందించారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రామయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా చేయడానికి ముందుంటామని తెలిపారు. రామయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రజలకు సేవ చేయడంలో పగలు రాత్రి తేడా లేకుండా కుల మత అనే బేధాలకు తావు లేకుండా నిరంతరాయంగా 24 గంటలు ప్రజలకు సేవ చేయడానికి ముందుంటామని పేర్కొన్నారు.



కేంద్ర మంత్రి పెమ్మసానితో గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి

కేంద్ర మంత్రి 'పెమ్మసాని'ని కలిసిన రమణారెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి : గుంటూరులో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యుగంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత అనే అంశంపై జరిగిన సదస్సుకు మదనపల్లి గోల్డెన్ వ్యాలీ విద్యా సంస్థల అధినేత ఎన్.వి.రమణారెడ్డి హాజరై కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కలివారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, అభివృద్ధి చెందుతున్న సాంకే తికతపై సలహాలు, సూచనలు అనే అంశంపై చర్చించడానికి తనకు ఆహ్వానం అందడంతో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి చర్చించామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, అభి వృద్ధి చెందుతున్న శాంకేతికత ప్రాముఖ్యత, ఏ విధంగా ఉపయోగించాలో చర్చిచామని తెలిపారు.

శిశు సంరక్షణ తల్లి బాధ్యత

ప్రజాశక్తి- కలకడ : శిశు సంరక్షణ కోసం ప్రతి తల్లి బాధ్యతగా వ్యవహరించాలని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎంవి కిషోర్ కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని దేవులపల్లిలో నిర్వహించిన 104 సేవలలో భాగంగా సమావేశంలో గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ శిశు సంరక్షణ తల్లి బాధ్యత బాల్యం ఆరోగ్యంగా గడపాలంటే బిడ్డ అనారోగ్య లక్షణాలు వెంటనే గుర్తించే నైపుణ్యం ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలన్నారు ఆనారోగ్యం లక్షణాలపై తల్లి తరచూ ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.న ప్రస్తుత పరిస్థితుల్లో జ్వరం, జలుబు, నీరసం, శ్వాస తీసుకోవడం కష్టం ఉండటం, వాంతులు చేసుకోవడం, అసాధారణ విరేచనాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని పేర్కొన్నారు. ఏదైనా చిన్నపాటి అనారోగ్య లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స, సూచనలు, సలహాలు పొందాలన్నారు. ఆరోగ్యం రక్షించుకోవడానికి స్థానిక ఆశా కార్యకర్తల సహకారం తీసుకోవాలని, పుట్టిన శిశువుకు అర్ధగంట లోపు ముర్రుపాలు పట్టడం, ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు అదనపు ఆహారం ఇవ్వడం, బిడ్డకు తల్లిపాలు, ఆహారం ఇచ్చే ముందు చేతులు శుభ్రత తప్పగా పాటించాలని, వాతావరణ మార్పులకు అనుగుణంగా బిడ్డని పూర్తిగా బట్టలతో కప్పివుంచడం, చలిగాలిసోకకుండా ఉన్ని బట్టలను ధరించడం, నిర్దేశించిన సమయంలో ఒక్కో టీకాకు నెల వ్యవధిలో పూర్తి టీకాలు ఇప్పించడం మొదలగు అంశాలపై తల్లులకు అవగాహన కలిపించారు. అనంతరం స్థానిక సచివాలయం పరిధిలో నీటి తొట్టి గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసి దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల దోమలు గుడ్లు పెట్టి లార్వా అభివృద్ధి చెంది రోగాలకు నిలయంగా ఉందని దానిపై వెంటనే చర్యలు తీసుకుని సచివాల సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించామన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇ జి.జయరామయ్య, పర్యవేక్షకులు వెంకటేస్వరరావు, ఎల్‌హెచ్‌పి ఎ.రాజసులోచన, ఎఎన్ఎంలు వి.రమణమ్మ డి.వరలక్ష్మి, ఆశాకార్యకర్తలు జి.వెంకటలక్ష్మి డి.రెడ్డమ్మ పాల్గొన్నారు.

వైభవంగా మహాశివుడికి అన్నాభిషేకం

ప్రజాశక్తి-వాల్మీకిపురం : పడమర పొలిమేర ధర్మపథంలో వెలసిన శ్రీ కార్యసిద్ధి అభయాం జనే యస్వామి సమూహ దేవా లయంలో సోమవారం అమావాస్యం సందర్భంగా మహాశివునికి అన్నా భిషే కం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జగన్మాత గోముఖ దేవి సమేత శ్రీ హరిహర బ్రహ్మ లింగోద్భవ మహాశివునికి సప్తధాతు, క్షీర, ఏక వార మహా రుద్రాభిషేకం నిర్వహించారు. షిరిడిసాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో మహాశివునికి జలాభిషేకం, పాలాభిషేకం, పసుపు, కుంకుమ, చందనం, విభూది అభిషేకాలు నిర్వహించి, అన్నాభిషేకం నిర్వహించారు.

వైఎస్ఆర్ ఆశయాలను నెరవేరుస్తాం : 'గడికోట'



రాయచోటి: వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేరుస్తామని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా రాయచోటి పట్టంలోని ఎస్ఆర్ కల్యాణ మండపం రింగ్ రోడ్డు , బస్ స్టాండ్ సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, జడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్‌తో కలిసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వై స్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలోని ఎన్నో నీటి ప్రాజెక్టులతో పాటు మన ప్రాంతంలోని వెలిగల్లు, జరికోన, శ్రీనివాస పురం ప్రాజెక్ట్ లను నిర్మించిన ఘనత ఆ మహానేతకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జాకీర్, సుగవాసి శ్యామ్, ఫయాజ్ అహమ్మద్, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పొదలపల్లె అశోక్,ఫైరోజ్, రాజా, జగదీష్,రూపేష్, జాకీర్ హుసేన్, బావాజీ పాల్గొన్నారు.**సుండుపల్లి :** స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్‌పిటిసి ఇస్మాయిల్; జెసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, మండల మైనార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **రామాపురం:** మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే తన ధ్యేయంగా ఉమ్మడి రాష్ట్రంలో పాలనతో పేదల హృదయాలలో చెరగని ముద్ర వేశారన్నారు కార్యక్రమంలో జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, వైసిపి మండల కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి మండల కో-ఆప్షన్ సభ్యులు జిలాని బాషా, సర్పంచ్‌లు రామాంజులు, సుబ్బయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వీరబల్లి :** మాజీ ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి, ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, యువ నాయకుడు మదన్ రెడ్డి, వీర నాగిరెడ్డి, ఆధ్వర్యంలో గుర్రప్ప గారి పల్లి పంచాయతీ కోనేటి వాండ్ల పల్లె దగ్గర ఉన్న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గాలివీటి వీరనాగిరెడ్డి, సుబ్బరామరాజు, చమ్మర్తి సుబ్బరామరాజు, నరేష్ స్వామి, మనీ రాజు, సింగల్ విండో ప్రెసిడెంట్ రామానుజన్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, రామారావు, మహమ్మద్ ఖాసిం, ఎర్రయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నిమ్మనపల్లి, అగ్రహారంలో వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గడ్డం నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, సర్పంచ్ ఉషారాణి, బొట్టు రమణ, రాజన్న పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు నాయకులు వేమిలేటికోటి భాస్కర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, చిన్నికృష్ణ ఆధ్వర్యంలో సిహెచ్‌సి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షబ్బీర్, సంకు, హరికృష్ణ, పవన్, పాగొండ రఫీ, ఫయాజ్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో బికె.పల్లి వైఎస్ఆర్ కాలనీలో వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ముబారక్ ఖాన్, ఖాదర్ బాషా, శరత్ కుమార్‌రెడ్డి, మహబూబ్ పీర్, మహమ్మద్ రఫీ, నాగరాజ, పాలేటి, మహమ్మద్, అన్వర్, బక్షు సయ్యద్, సోను, అమీర్ జాన్, ఈశ్వరమ్మ పాల్గొన్నారు. **కలకడ:** పేదల పాలిట ఆపద్బాంధవుడు అపర భగీరథుడుగా పేరు పొందిన మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బస్టాండ్ సమీపంలో వైఎస్ఆర్ విగ్రహం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎంపిపి శ్రీదేవి రవికుమార్, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ అక్రమబాష, దావిదాబాషా, షావత్ అలీ, నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, జిలాని బాష, కరీముల్లా బాష, మస్తాన్ అహ్మద్, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. **నందలూరు:** వైసిపి మాజీ మండల అధ్యక్షులు సిద్ధవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సుధాకర్, త్రినాథ్, నడివీధి సుధాకర్, ఆనంద్ కుమార్, నరసింహారెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, నాగసుబ్బయ్య, మల్లికారున్‌రెడ్డి, సుధా, గ్రీష్మంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్బు, నరసింహారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ యాదవ్, మధు యాదవ్, షావలి, ముమ్మడిశెట్టి సుధాకర్, పుత్తా శంకర్, పనతల గంగయ్య, మోషే పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్లో, రాగి మాన్ రచ్చ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కెఆర్ మల్‌రెడ్డి, కరీం, శివారెడ్డి, రమణారెడ్డి, సిద్ధారెడ్డి, పూజారి శంకర్ రెడ్డి, రామ్మూర్తి, జమాల్ బాషా, షాదిక్, పద్మనాభరెడ్డి, తాళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు. **పీలేరు:** మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పిఎల్ఆర్ ప్రాంగణంలో వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, జడ్‌పిటిసి ఏటి రత్నశేఖర్‌రెడ్డి, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ స్టాంపుల మస్తాన్ సాహెబ్, దండు జగన్మోహన్‌రెడ్డి, షేక్ షాకీర్, వైస్ ఎంపిపి నెల్లూరు వెంకటాచలపతి, పెద్దోడు, భాస్కర్‌రెడ్డి, నాగరాజమ్మ పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** పేదల గుండె చప్పుడు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, నాయకులు చింతల శివానంద రెడ్డి, బిడ్డల కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, శ్రీధర్‌రాయల్, శ్రీనివాసులు శెట్టి, మహబూబ్‌బాషా, పులి శివా రెడ్డి, చికెన్‌మస్తాన్, సైపుల్లా, ప్రవీన్, శంకర, శీన, రాజన్న, ప్రసాద్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.



మదనపల్లె: వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కలకడ : వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్నూరులోని యల్లటూరు భవన్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరానికి సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం చేసిన యువకులను అభినందించారు. సందర్భంగా ఎల్లటూరు శ్రీనివాసరాజు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి చిత్రపటాన్ని అందజేశారు. **వీరబల్లి :** టిడిపి రాజంపేట ఇన్‌ఛార్జి సుగవాసి సమక్షంలో టిడిపి మండల ఇన్‌ఛార్జి తాటి గుంట్ల శ్రీధర్ రెడ్డి, జనసేన నాయకులు గుగ్గిళ్ళ వెంకటేష్, ఆధ్వర్యంలో డిప్యూట సిఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో మొక్కల నాటారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థినులకు, నాయకులకు స్వీట్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జయచంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, ఎపిఒ నాగరాజ్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటరమణ, సర్పంచ్ నాగార్జున చారి, నాగార్జున, పద్మనాభ రెడ్డి, జై చంద్రారెడ్డి, జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు గుగ్గిళ్ళ వెంకటేష్, వెంకటేష్ నాయుడు, బిసి సెల్ తుమ్మల రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **రామాపురం :** పవన్ కల్యాణ్ 53వ పుట్టినరోజు సందర్భంగ అన్నమయ్య జిల్లా బలిజ సంక్షేమ సేన అధ్యక్షుడు బుడ్డా శరత్ బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు వృద్ధులకు అన్నదానం తోపాటు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాపు బలిజ సంక్షేమ సేన కార్యదర్శి సుబ్బయ్య, తంబళ్లపల్లె జనసేన నాయకులు నాగార్జున, హరీష్, పరమేష్, రవికుమార్, టిడిపి నాయకులు మన్నేరు రవి, రామాంజనేయులు, దర్శి, ప్రేమాలయం సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కువ్యాణ్ జన్మదిన వేడుకలను పీలేరులో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెజవాడ దినేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, పీలేరు మండల అధ్యక్షుడు



రాజంపేట : రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి

మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారను. కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గజేంద్ర, మున్నా, రాజేష్, నవీన్, పవన్, గౌస్, గాయత్రి, గురు మోహన్, నరేష్, విజయ్, వెంకటరమణ, హరీష్, ధనంజయ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** కూటమి నాయకులు పవన్ కల్యాణ్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. పవన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. **సుండుపల్లి :** మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ బస్ సెల్టర్ దగ్గర మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో జనసేన వీర మహిళా సుగుణమ్మ సమక్షంలో పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయుకులు షేక్ ఖాదర్‌వలి, మంగిరి రమణ, తలారి రాజా, గాడిదల నారాయణ, గండి కోట సుబ్బారాయుడు, గండి కోట మణి, పూజారి రామయ్య, ఏనుగొండ రాజమ్మ, పసుపులేటి లక్ష్మిదేవి, గాడిదల చెంగమ్మ, రాగి నూతల రత్నమ్మ, నాగలక్ష్మి, చింతమాని లక్ష్మిదేవి సామీసేని సావిత్రమ్మ, ప్రజా సంఘాల నాయకులు కె.వి.రమణ, డివి రమణ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట కళ్యాణ్, మండల అధ్యక్షులు ప్రదీప్ సింగ్, ఉపాధ్యక్షులు ఈతకట్ట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌కు జన సైనికులు మండల సరిహద్దు కేశవరెడ్డి పాఠశాల నుంచి నిమ్మనపల్లె వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలను ఆప్యాయంగా పలకరిస్తూ పరామర్శించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విజయానికి టిడిపి, జనసేన, బిజెపి సమన్వయ స్నేహత్వమే ముఖ్యకారణమన్నారు. కూటమి ప్రభుత్వం క్రమశిక్షణ కల ప్రభుత్వమని అందులో భాగమైన జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రమశిక్షణ, వినయ విధేయత కల వ్యక్తన్నారు. అటువంటి వ్యక్తి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలో పెద్ద ఎత్తున వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని ప్రతి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని తెలిపారు. పార్టీ అధిష్టానం ఎంత క్రమశిక్షణతో ఉందో అంతే క్రమశిక్షణతో కింది స్థాయి వరకు మనమందరం కలిసుండాలని కోరారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని, మదనపల్లె-నిమ్మనపల్లె డబుల్ రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభిస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. అనంతరం నిమ్మనపల్లె పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను జనసేన పార్టీ నాయకుల ద్వారా బహూకరించారు. ముష్టూరు గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినిలకు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈతకట్ట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థినిల రోజువారి అవసరాల నిమిత్తం బకెట్లు, ముగ్గులను పంపిణీ చేశారు. విద్యార్థినిలు బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్, విద్యాసాగర్, అడపా సురేంద్ర, రాజన్న, మల్లప్ప, శ్రీపతి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు బకెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మహిళకు కుట్టు మిషన్ అందజేస్తున్న ముక్కా, ఎమ్మెల్యే

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి 23 మంది మహిళలకు కుట్టుమిషన్లు, 80 మంది పారిశుధ్య కార్మికులకు దస్తులను జనసైనికుల పంపిణీ చేశారు. స్థానికంగా ఓ ప్రయివేట్ కల్యాణ మండపంలో పవన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముక్కా వరలక్ష్మి, సాయి వికాస్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, సాయి లోకేష్, సర్పంచ్ సంయుక్త, ఎన్ఎస్ఆర్, పగడాల చంద్రశేఖర్ వెంకటేష్ జోగినేని మణి, నాగరాజ, కట్టా ఉమ, తులసి పాల్గొన్నారు.

పెయింటర్స్ కాలనీని బి.కొత్తకోటలోనే కొనసాగించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బీరంగి గ్రామ పంచాయతీ సర్వే నెంబర్ 58లో ప్రభుత్వం చేత నిర్మితమైన పెయింటర్స్ కాలనీని బి.కొత్తకోట నగర పంచాయతీ ఆధీనంలోనే కొనసాగించాలని సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15 సంవత్సరాలుగా కొనసాగుతున్న విధానాన్ని ఇకమీదట అమలు చేయలేమని నిరాకరించిన బి.కొత్తకోట నగర పంచాయతీ అధికారుల వైఖరిని నిరసిస్తూ సోమవారం శ్రీషిరిడి సాయి పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఎస్.మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బషీర్ ఖాన్ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా 2003లో 120 మంది పెయింటర్స్, తాపీ మేస్త్రి, సాదుశెట్టి తదితర కార్మికులకు ఇంటినివేశ స్థల పట్టాలు పంపిణీ చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాయన్నారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లకు అసైన్‌మెంట్ నెంబర్లు, ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లకు ఎన్ఒసిలు కేటాయించి ఇంటి, నీటి పన్నులు కూడా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు నగర పంచాయతీ అధికారులు నిరాకరించడం చాలా బాధాకరమని వాపోయారు. నగర పంచాయతీ కమిషనర్ మనోహర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథ్, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.జవహర్ బాబు మండల నాయకులు ఎం.అష్రఫ్ అలీ, బి.వెంకటరెడ్డి, షమీవుల్లా, బి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, వెంకటరమణ, చెన్నకేశవులు, రమేష్, జి.నారాయణస్వామి, ఎం.గంగులప్ప, హబీబ్, లలితమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ హరికుమార్

ఓటర్ల జాబితా తప్పలను సరిదిద్దాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

బిఎల్ఒలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించి అందులో తప్పొప్పులను సరిదిద్దాలని తహశీల్దార్ హరికుమార్ ఆదేశించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఒలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఎల్ఒలో ఓటర్ల జాబితాతో ఇంటింటికి వెళ్లి ఏవైనా తప్పులు ఉంటే వాటిని గుర్తించి మృతి చెందిన వారి పేర్లను గుర్తించి వారిని తొలగించాలన్నారు. 18 సంవత్సరాల నిండిన యువతి యువకులను గుర్తించి వారి పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - పుల్లంపేట

వినాయక మండపాలు ఏర్పాటు కోసం తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 7వ తేదీ జరుపుకోనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా పలు గ్రామాలలో విగ్రహాలను ఏర్పాటు చేస్తారని తెలిపారు. విగ్రహాలు ఏర్పాటు చేయడానికి తప్పక పోలీసుల అనుమతులు తప్పనిసరిగా పొందాని చెప్పారు. ఈ ఏడాది ప్రభుత్వం గణేష్ నెట్ సేవ్ డాట్ నెట్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందులో మండపాలు ఏర్పాటు చేయు కమిటీ సభ్యుల పేర్లు నమోదు చేసి ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న విషయం తెలియపరిస్తే ఆన్‌లైన్ ద్వారా అనుమతులు లభిస్తాయని తెలిపారు. 79950 95800 వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అనే మెసేజ్ పంపితే మంటపాలు ఏర్పాటు చేయడానికి కావలసిన పరిపూర్ణమైన వివరాలు తెలియజేస్తారన్నారు. ఈ విషయాన్ని మండపాలు ఏర్పాటు చేయగల కమిటీ సభ్యులు గమనించుకోవాలని గుర్తు చేశారు.

జ్వరంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పుల్లంపేట : మండల కేంద్రంలో నివాసముంటున్న ఆర్.నరసింహ సోమవారం తీవ్ర జ్వరంతో మృతి చెందారు. వివరాల్లోకెళితే నరసింహ కువైట్‌లో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉండేవాడు. మూడు నెలల క్రితం కువైట్ నుండి ఇండియాకు వచ్చారు. గత సోమవారం జ్వరంతో స్థానిక హాస్పిటల్‌లో చూపించుకోగా తగ్గకుండా ఉండేసరికి బుధవారం తిరుపతికి వెళ్లగా అక్కడ హాస్పిటల్ చేశారు. తిరుపతి ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నరసింహమూర్తి మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : 'నల్లారి'

ప్రజాశక్తి-వాల్మీకిపురం: పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు, నల్లారి అభిమానులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల పట్టణానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు జనార్ధన్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మృతుడు జనార్ధన్ స్వగృహానికి చేరుకొని, ఆయన కుమారులు రాజగోపాల్, మురళిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వాల్మీకిపురంకు వచ్చిన మాజీ సీఎంకు నల్లారి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంభం నిరంజన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వలిగట్ల వెంకట్రమణ, గాంధీపేట రమణ, పులి నరేంద్ర కుమార్ రెడ్డి, బొక్కసం రామక్రిష్ణ, ఆనంద, పివి నారాయణ, రాజేంద్రాచారి, సైదు, ఖలందర్, కేకే, సయ్యద్‌బాషా, రెడ్డి పాల్గొన్నారు.



జనార్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ సీఎం నల్లారి